# 15th Day Events of Manuscriptology & Palaeography workshop

తేది:05.10.2018

ద్రావిడ విశ్వవిద్యాలయంలో "మ్యానుస్క్రిప్టాలజీ అండ్ ఫాలియోగ్రఫీ" అన్న అంశంపై డా.శ్యామల పర్యవేక్షణలో శాసనాల గురించి జరుగుతున్న వర్క్‌షాపులో భాగంగా 15వ రోజు ఉదయం కుంబకోణం, రాజావేదకావ్య పాఠశాల కులపతి డా.ఎన్.వి.దేవిప్రసాద్ శర్మ రిసోర్స్‌పర్సన్‌గా పాల్గొని తాళపత్ర గ్రంథాల పరిష్కరణలో భాగంగా సంస్కృతంలోని అలంకార, చందస్సుల గురించి వివరించారు. సంస్కృతంలోని వాక్యాన్ని విభజించినట్లైతే అనేక అర్థాలు వస్తాయని భారత, భాగవత రామాయణాల రచనల్లోని అలంకారాల ద్వారా వివరించారు. సంస్కృత పదాలకు అనేక అర్థాలు ఉంటాయని, సంస్కృతంలో శబ్దజాలం ప్రస్తుతం లక్షల్లో ఉన్నాయి, వీటిని విడమరచి శబ్దజాలాన్ని ప్రయోగించే కొద్దీ కోట్ల శబ్దజాలాన్ని ఏర్పరుచుకోవచ్చని అన్నారు.

మధ్యాహ్నం జరిగిన సెషన్‌లో ఆచార్య పి.బి.దేవకి గారు పాల్గొని పూర్వీకులు తాళపత్రాల్లో రచనలు చేయడానికి గల నైపుణ్యం, సామర్థ్యం, ఏకాగ్రతను సంపాదించుకోవడానికి సమతుల్యమైన పోషక ఆహారం తీసుకునేవారని అన్నారు. పూర్వీకులు వారానికి సరిపడా ఆహార ప్రణాళికను అనుసరిస్తూ ప్రతి రోజూ సమానంగా ఉదయం పాలు తాగడం మొదలు వారు తినే ఆహారంలో ఉపయోగించే బియ్యం, రాగులు, సజ్జలు, కొర్రలు మొదలుకొని పప్పుదినుసులైన కంది, మినుము, పెసర, ఉలవలతో పాటు కూరగాయలు, పండ్లు మొదలైన వాటిని సమానంగా తగినంత తీసుకోవడంవలన ఆర్యోకరమైన జీవితాన్ని గడిపారని అన్నారు. ఈ నాడు మనం తినే ఆహారంలో సమతుల్యత లేకపోవడంతో పాటు క్రిమిసంహారక రసాయనాలు ఉపయోగించిన ధాన్యము, పండ్లు, కూరగాయలు, నూనెలు తీసుకోవడంతో అనారోగ్యపాలు అయి జీవితకాలాన్ని తగ్గించుకుంటున్నామని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ మితాహారం సమతుల్యమైన ఆహారం తీసుకుని ఆరోగ్యవంతమైన జీవిత కాలాన్ని పొందుతూ మంచి పరిశోధనలపై శ్రద్ధ చూపుతూ తమ కర్తవ్యాన్ని నెరవేర్చాలని కోరారు.




